# యుగముల దైవీక ప్రణాళిక

## (రెండవ మరియు మూడవ ప్రపంచము)

## పాఠము-5




బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

# బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము – 5

# యుగముల దైవీక ప్రణాళిక


### (రెండవ మరియు మూడవ ప్రపంచము)

**ముఖ్య గమనిక:** ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన "కింగ్ జెమ్స్ వెర్షన్" (**Authorized KJV**) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(**BSI Telugu Version**) బైబిలు గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

నేడు మనము **"యుగముల దైవీక ప్రణాళిక"** అను పాఠము యొక్క **రెండవ భాగమును** ధ్యానించుకుందాం – అందులో **"రెండవ ప్రపంచమును"** మరియు **"మూడవ ప్రపంచమును"** గూర్చి వివరముగా తెలుసుకుందాం.

ఈ యుగముల చిత్రపటములో **'B'** అనే అక్షరము రెండవ ప్రపంచము యొక్క కాల వ్యవధిని సూచించుచున్నది.



ఈ “రెండవ ప్రపంచము” **సరిగ్గా** జలప్రళయము యొక్క మొదటి రోజు నుండి **ఆరంభించబడినది. ( ఆదికాండము 7:11 )**

“ఒక లోకము **(మొదటి ప్రపంచము)** ముగించబడి అదే రోజు మరొక లోకము **(రెండవ ప్రపంచము)** ఆరంభమైనది.”

నోవహు అతని కుటుంబికులు **ఒక ఏడాది పది రోజులు(375 రోజులు)** ఆ ఓడలోనే వుండిరి. **( ఆదికాం 7:11/8:4)**



వర్షము వలన జలప్రళయము **40 పగలు, 40 రాత్రులు** కొనసాగినా, భూమిమీద వుండిన నీరు ఇంకుటకు ఒక ఏడాది పదిరోజులు పట్టినది.

రెండవ ప్రపంచము యొక్క కాలములో **మూడు భాగములుండుట** మనము గమనించవలెను. దీనినే మనము **“యుగములు”** అని పిలుస్తున్నాము.

**1.** రెండవ ప్రపంచము యొక్క మొదటి భాగము **“పితరుల యుగము”** అని పిలుస్తున్నాము. దేవుడు ఈ యుగములలో “ఒక వ్యక్తితో” లేదా “పితరులతో” సహవాసము చేసి యున్నాడు.


**2.** రెండవ భాగమును, **“యూదుల యుగము”** అని పిలుస్తున్నాము. ఈ యుగములో దేవుడు ఇశ్రాయేలు దేశముగా పిలువబడు యాకోబు యొక్క 12 కుమారుల సంతతితో సహవాసము చేసి యున్నాడు.

# 3

**3.** మూడవ భాగమును **“సువార్త యుగముగా”** పిలుస్తున్నాము. ఈ యుగములో దేవుడు క్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించి ఆయనను వెంబడించు వారితో సహవాసము చేసి యున్నాడు.

ఇప్పుడు మనము ఈ పాఠమును వివరముగా చూద్దాం.

జలప్రళయము **ముగిసి** భూమిమీద వుండిన నీరు పూర్తిగా ఇంకిన తర్వాత **నోవహు మరియు అతని కుటుంబికులు ఏడుమంది (2 పేతురు 2:5)** మొదటి ప్రపంచము నుండి రక్షించబడిరి.



**కాబట్టి ఈ ఎనిమిది మందితో రెండవ ప్రపంచము ఆరంభమైనది !!**

దీనిని గూర్చి క్రింది వాక్యములో స్పష్టముగా తెలుసుకుందాం–

**ఆదికాండము 9 : 18,19**

**“ఓడలో నుండి వచ్చిన నోవహు కుమారులు షేము హాము యాపెతనువారు...ఈ ముగ్గురు నోవహు కుమారులు, వీరి సంతానము భూమియందంతట వ్యాపించెను.”**

నేడున్న ప్రజలందరు వీరి ద్వారా విస్తరించియున్నారు.

## నోవహు కుమారులలో ఎవరు చిన్న ఎవరు పెద్దవారు?

వారి వరుస క్రమము క్రింది వాక్యములో వ్రాయబడినట్లున్నదా-

**ఆదికాండము 5 : 32**

**"షేమును హామును యాపెతును కనెను"**

(**ఇదే వరుస క్రమం ఆదికాండము 9:18వ** వాక్యములో కూడా వ్రాయబడియున్నాది)

ఇదే నోవహు కుమారుల **వరుస క్రమమా** ?

**ఆదికాండము 10 : 21**

**"ఏబెరు యొక్క కుమారులందరికి పితరుడును, పెద్దవాడయిన యాపెతు సహోదరుడునగు షేముకు కూడా సంతానము పుట్టెను."**

**ఆదికాండము 9 : 24**


**"అప్పుడు నోవహు మత్తునుండి మేలుకొని తన చిన్న కుమారుడు(హాము) చేసినదానిని తెలిసికొని...."**

ఔను, పై తెలిపిన వాక్య ప్రకారము చూచినపుడు, **యాపెతు** పెద్దవాడనియు, **హాము** చిన్నవాడనియు స్పష్టముగా తెలుసుకొనుచున్నాము.

తద్వారా మనము వాక్యమును చదివినపుడు చాలా జాగ్రత్తగా చదవాలని తెలుసుకొనుచున్నాము.

**ఆదికాం. 5: 32 ఈ వాక్యములోని నోవహు కుమారుల వరుసక్రమము తారుమారుగా యున్నది !**

ఇప్పుడు మనము నోవహు సంతతిలో ఒక్కొక్క వంశావళి ఎలా ఏర్పడిందో చూద్దాం ( **ఆదికాం 9: 19**) -



# యాపెతు

మనము యాపెతు నుండు వచ్చిన వంశావళి గురించి అధ్యాయనం చేద్దాం, క్రింది వాక్యమును చదువుదాం-

**ఆదికాండము 9:27**

**"దేవుడు యాపెతును విశాలపరచును అతడు <u>షేము గుడారములో నివసించును.</u> అతనికి కనాను దాసుడగును."**

ఈ ప్రవచన వాక్యము...

**...ఏలుబడి చేసె లేదా అధిపత్య స్వభావముగల** మానవ జాతిని సూచిస్తున్నది.

## లోకములో వీరెవరు ?


వీరు తెల్ల చర్మమముగల మానవ జాతి –కాకాసియన్(**CAUCASIAN)** జాతి.

**ఎందుకు**?

తెల్ల చర్మముగల ప్రజలు యూరప్ నందు తర్వాత ఉత్తర, దక్షిణ అమెరికా దేశములో నివాసమేర్పరచుకొనిరి. వీరందరికి **పితరుడు** యాపేతు.

ఈ జాతిలో నుండి అనేకమంది **రాజులు, నాయకులు** లేచియున్నారు. ఇంకా, ప్రస్తుతపు రాజకీయము, వాణిజ్య, క్రీడా రంగాలలో నాయకులుగా ఉన్నది కూడ వీరే.

# షేము



మనము షేము నుండు వచ్చిన వంశావళి గురించి అధ్యయనం చేద్దాం, క్రింది వాక్యమును చదువుదాం–

**ఆదికాండము 9 : 26**

**"Blessed be the LORD God of Shem; and Canaan shall be his servant."**

**"షేము దేవుడైన యెహోవా స్తుతింపబడును గాక ! కనాను అతనికి దాసుడగును."**

ఎవరు ఈ **"షేము దేవుడు"** (**LORD GOD**)?

ఇక్కడ తెలుగు బైబిలులో **"షేము దేవడైన యెహోవా"** అని తప్పుగా తర్జుమా చేయబడియున్నది. అది "షేము దేవుడు" అని తర్జుమా చేసియుండాలి.

అది ఆదాము హవ్వతో ఏదేను తోటలో మాటలాడిన దేవుడును, అనేక శతాబ్దముల తర్వాత ఇశ్రాయేలు దేశమున బెత్లేహేము ఊరిలో పుట్టిన **"యేసు ప్రభువుని"** సూచించుచున్నది.

అవును, ఆ విధంగా యేసు ప్రభువు **భూలోక ఆరంభము** షేము లేదా షేమియుల దేశములోనే జరిగినది.

షేమియుల ఆసియా ఖండమునకు చెందినవారు. షేము సంతతిలో అధికముగా **మంగీలియా జాతికి** చెందినవారు...మరియు ఇప్పుడున్న చైనా,

కొరియా, థాయ్‌లాండు, మలేషియా, బర్మా, ఇండొనేషియా, సింగపూర్, ఫిలిప్పైన్సు దేశములో షేము వంశస్తులు నివసించుచున్నారు.

వీరు సహజముగానే శాంతియుత ప్రజలు, **దేవుని యందు భయభక్తులు** గలవారిగాను వుండి, దేవుని వెదకేవారుగా వున్నారు.

చైనా మరియు భారత దేశములోని ప్రజలు ఏలుబడి చేసె స్వభావముగల యాపెతు వంశావళికి చెందినవరైతే ఎలాగుండునో ఒక్కసారి ఉహించి చూడండి.

లోకమందున్న **మతములన్నియు** ఈ షేము వంశము నుండి **ఆరంభించియున్నదని** మనము గ్రహించగలము.

**ఉదాహరణకు :** యూదా మతము, బౌద్ధ మతము, హిందూ మతము, జైనమతము, క్రైస్తవ మతము, ఇస్లాము మతము మొదలైనవి...

ఆసియా ఖండములో వున్న ఇండియా పూర్తిగా షేము వంశస్థులు కారు అనే విషయాన్ని క్రింద వచ్చే భాగములో చూడగలము.

# హాము

నోవహు **చిన్న కుమారుడైన** హామును గూర్చి ఒక వినోదమైన కార్యమును చూడగలము.

**ఆదికాండము 9 : 20, 21**

**"నోవహు వ్యవసాయము చేయనారంభించి, ద్రాక్షతోట వేసెను. పిమ్మట ద్రాక్షా రసము త్రాగి మత్తుడై తన గుడారములో వస్త్రహీనుడుగా నుండెను..."**

నోవహుకు ఏమి సంభవించెను?

నిజముగా అతడు త్రాగి మత్తుడైయుండెనా?

దానిని గూర్చి తెలుసుకుందాం-



నోవహు ద్రాక్షతోట **"వ్యవసాయదారునిగా"** వుండెను. అతడు ద్రాక్షతోటను నాటెను. నోవహు మొదట ప్రపంచములో ఏమి చేశాడో **అదే కార్యమునే** రెండవ ప్రపంచములోను చేసెను.

అతడు ద్రాక్ష తోట నాటి, ద్రాక్షరసమును పిండి, తనకోసం పెద్ద పెద్ద పాత్రలో సమకూర్చి వాడుకొనుచుండెను. ఇది **మొదటి ప్రపంచమున** అతని వాడుకగా వుండెను.

అయితే, రెండవ ప్రపంచమున **గొప్ప మార్పు** కలిగియుండెను !

జలప్రళయమునకు తర్వాత **శీతోష్ణ స్థితులలో** పూర్తిగా మార్పు కలిగియుండెను !

దీనిని గూర్చి **ఆదికాండము 7:11వ** వాక్యములో చదువగలము, భుమి చూట్టు వలయము ఆకారములో ఉన్న **"నీటి పొర" విరిగిపడెను.**

**ఆదికాండము 7 : 11 – ".... ఆకాశపు తూములు విప్పబడెను."**

చల్లదనముగా వుండిన మొదటి ప్రపంచము **శీతోష్ణ స్థితి మారి,** భూమి యొక్క వాతావరణము ఎక్కువ చల్లదనముగాను, ఎండగాను ఉండెను, సూర్యకాంతి నేలను **నేరుగా** తాకుచుండెను. అందువలన నోవహు పొదుపుచేసి వుంచిన ద్రాక్షరసము **పులిసి** మద్యముగా మారిపోయినది.

**అయితే ఈ మార్పును నోవహు ఎరుగకుండెను !!**

దీనినెరుగని నోవహు మత్తుడయ్యెను.



**మద్యము** మనుష్యుని మెదడులో వున్న "చిన్న మెదడు" భాగములపై ప్రభావము చూపును మరియు అవయవాల కదలికలు సమన్వయం కోల్పోయి నియంత్రణ లేకుండా, ఇది **విలక్షణమైన "తాగుబోతుల నడకకు"** దారితీయును.

ఇలా నోవహునకు మద్యము తాగిన **మొదటి** అనుభవాన్ని పొందినప్పుడు, అతని తన గుడారములో వస్త్రమును మార్చుకొనుటకు ప్రయత్నిస్తునప్పుడు, తాగిన మత్తులో తన తెలివిని కోల్పోయి సగం వస్త్రహీనుడుగా నిద్రించియుండును.

**తర్వాత ఏమి జరిగినది, క్రింది వాక్యములో చదువుకుందాం-**

**ఆదికాండము 9 : 22**

**"అప్పుడు కనానుకు తండ్రియైన హాము తన తండ్రి వస్త్రహీనుడై యుండుట చూచి బయటనున్న తన యిద్దరు సహోదరులకు ఆ సంగతి తెలిపెను."**

హాము తన తండ్రి వస్త్రహీనుడై యుండుట **చూచి** బయటనున్న తన యిద్దరు **సహోదరులకు** ఆ సంగతి తెలిపెను.



23వ వచనములో అతని సహోదరులిద్దరు వస్త్రమొకటి తీసికొని తమ యిద్దరి భుజముల మీద వేసికొని **"వెనుకకు నడిచి వెళ్లి తమ"** తండ్రి దిసమొలను కప్పిరి.

మరుసటి రోజు ఉదయం నోవహు తాగిన మత్తు నుండి మేల్కొన్నప్పుడు ఏమి జరుగుతుందో, క్రింది వాక్యమును చదివి తెలుసుకుందాం-

**ఆదికాండము 9 : 24,25**

**"అప్పుడు నోవహు మత్తునుండి మేలుకొని <u>తన చిన్నకుమారుడు చేసినదానిని</u> తెలిసికొని - కనాను శపింపబడినవాడై తన సహోదరులకు దాసానుదాసుడగును అనెను."**

ఇక్కడ హాము తప్పు చేసినపుడు నోవహు **"కనానును"** శపించుటకు గల కారణమేమి ?

**ఇది అనీతిగా కనిపించుట లేదా ?**

ఇంకా పుట్టని మరియు ఏ పాపము చేయని కనానును నోవహు శపించుట న్యాయయా ?

**నిజానికి అక్కడ ఏమి జరిగియుండును?**

నిస్సందేహముగా, నోవహు అవినీతిపరుడు **కాడు** !!

నోవహు చాలా **కోపముతో** ఇంకా **పుట్టని కనానును** శపించటానికి, **నిజంగా** ఏమి జరిగిందో తెలుసుకుందాం.

హాము మొదటి ప్రపంచం నుండి వచ్చాడని మనం గుర్తుంచుకోవాలి. మరియు ఆ ప్రపంచం గురించి మనం ఏమి చదువుకున్నాము ? క్రింది వాక్యమును చదువుదాం-

**ఆదికాండము 6: 5**

**"నరులు చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి"**

ఇది మొదటి ప్రపంచ స్థితిగా వుండెను, హాము ఈ లోకములో అన్ని కార్యమును చూచి జీవించియుండును.

మొదటి ప్రపంచములో జరిగిన **"చెడ్డ"** కార్యములేవి ?

**రోమా 1:27**

**"అటువలె పురుషులు కూడా స్త్రీ యొక్క స్వాభావికమైన ధర్మమును విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు, తమ తప్పిదమునకు తగిన ప్రతిఫలమును పొందుచు ఒకరియెడల ఒకరు కామతప్తులైరి."**

అవును, గొప్ప చెడు కార్యమైన స్వలింగ సంపర్కం(**HOMOSEXUALITY**) !
ఈ పాపమునే సొదొమ గొమొర్రా ప్రజలు చేసిరి . ( **ఆదికాండము 19 : 4,5**)

వాక్యము ద్వారా **ప్రత్యక్ష ఆధారము లేకున్నా** కూడ, జరిగిన **సంభవములను** బట్టి, క్రింది వాక్య సూచనల ద్వారా హాము పై చెప్పిన పాపమును చేసియుండవచ్చుననే తీర్మానమునకు రావచ్చు.

**ఆదికాండము 9 : 24**

**"అప్పుడు నోవహు మత్తునుండి మేలుకొని తన చిన్న కుమారుడు చేసినదానిని తెలిసికొని"**

**ఆదికాండము 9 : 22**

**"అప్పుడు కనానుకు తండ్రియైన హాము తన తండ్రి వస్త్రహీనుడై యుండుట చూచి..."**

**ఆదికాండము 10 :19**

**"కనానీయుల సరిహద్దు సీదోను నుండి గెరారుకు వెళ్లు మార్గములో గాజా వరకును, సొదొమ గొమొఱ్ఱా అద్మా సెబోయిములకు వెళ్లు మార్గములో లాషా వరకును ఉన్నది."**




ఈ విధముగా, హాము **తన తండ్రియైన** నోవహుపై **స్వలింగ** సంపర్క(Homosexuality) చర్యకు పాల్పడ్డాడని మేము సూచించుచున్నాము.

కాబట్టి, నోవహు అధిక కోపంగలడై హాము తన కుమారుడగు **కనానుతో** పాటు **వంశావళి యావత్తును** శపించబడుటకు కారకుడాయెను.

రెండవ ప్రపంచములో **మొదట** శపించబడిన **మానవ జాతి** ఏది......


వీరు **ఆఫ్రికా ఖండమునకు చెందినవారు** !



ఈ శపించబడిన వంశమే నేడు వున్న **"నీగ్రో"** **జాతికి** చెందిన ప్రజలు !

శాపం వారి **శారీరక స్వరూపంపై తీవ్రమైన ప్రభావాన్ని** చూపింది,

అది ఇతర మానవులందరి నుండి **భిన్నమైనవారిగా** ఉండుటకు కారణమైనది.



అవును!...**వారి లక్షణాలు, చర్మం, జుట్టు మొదలైన** వాటియందు గొప్ప భేదములు కనుగొనగలము.

<u>**ప్రియమైన ఆఫ్రికా దేశపు పాఠకుల గమనికకు:**</u>

**<u>ఆఫ్రికా ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీయడం</u> మా ఉద్దేశ్యము కాదు కానీ, ఆఫ్రికా జాతి ప్రజల <u>చరిత్రను</u> మరియు వారు ఎలా ఉనికిలోకి వచ్చరనే సంగతులను బైబిలు నేపథ్యము ద్వారా తెలియజేయలనుకుంటున్నాము.**


**కనాను మరియు దాని సంతతి** నేడున్న నీగ్రో ప్రజలే అనేందుకు మరికొన్ని **వాక్యాధారములు** క్రింద ఇవ్వబడియున్నది–

**ఆదికాండము 9 : 25**

**"కనాను శపింపబడినవాడై తన సహోదరులకు దాసాను దాసుడగును అనెను."**

నీగ్రో ప్రజలకు **దాస్యపు చరిత్ర గలదు**, కాబట్టి వారికి ఇది ఒక **లక్షణముగా** ఉన్నది.

ఔను, నీగ్రో ప్రజలు చరిత్రలో 1870వ సం|| వరకు అన్ని దేశము వారికి **దాసులుగా అమ్మబడిరి,** కొనబడిరి. వీరు **దేవిడ్ లివింగ్‌స్టన్ మరియు అమెరిక రాష్ట్రపతి అబ్రహాం లింకన్** గార్ల ప్రయాసముచేత దాస్యము నుండి విముక్తి పొందిరి.



ఆఖరిగా, **"దాసాను దాసుడగును"** అనే మాటలు దేనిని సూచించుచున్నది ?

**అలాగైతే, షేము హాము వంశాస్థులు కూడా దాసులుగా వున్నరా ?**

ఔను, **వారు దాసులుగ ఉండిరి**, దీనిని గూర్చి క్రింది వాక్యమున చదువగలము.

**రోమా 6 :16**

**" ... దేనికి మిమ్మును మీరు దాసులగా అప్పగించుకొందురో, అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా? "**

ఇలాగున, ఈ **లోకమంతయు "పాపమునకు దాసులుగా"** వున్నారు !

కాబట్టి హాము వంశస్తులు **"పాపమునకు దాసులుగా"** ఉన్న వారికి దాసులుగా వున్నారు.

ఇప్పుడు మనము **భారతీయుల** స్థితిని కొద్దిగా చూద్దాం

వీరు ఏ వంశమునకు చెందినవారు ? పూర్తిగా షేము వంశస్థులా ?

దీనికి గల జవాబు వారి చరిత్ర (వంశావళి)లో కనబడుచున్నది !

తూర్పు ఐరోపా నుండిన వచ్చిన **ఆర్యులు** ఉత్తర భారతదేశంలో కాపురముండిరి..... వీరు **యాపెతు సంతతికి** చెందినవారు.

ఆఫ్రికా నుండి వచ్చిన ఆది **ద్రావిడు** దక్షిణ భారతదేశములో కాపురముండిరి. వీరు **హాము లేదా కనానియ సంతతికి** చెందినవారు.

అలాగే, **షేము సంతతి** నాగాలాండు, మిజోరం, అరుణాచలప్రదేశ్ మొ// ప్రదేశములో కాపురముండిరి.

**కావున పైన చెప్పబడిన వంశముల మిశ్రమమే భారతదేశము.**

నేడును దక్షిణ భారతదేశములో అందమైన చర్మం, ఉంగారల జుట్టు మరియు పెద్ద ముక్కు మరియు పెదవులు గల వారు ఉన్నరు...**అదేసమయాన** నల్లని చ్రర్మం రంగుతో చక్కని ముక్కు నిటరైన జూట్టుతో మంచి ముఖ లక్షణము గలవారుగా కూడ వున్నది. **ఇలాగున భారత దేశము మిశ్రమమైనది.**

భారతీయుల **మానసిక స్థితిగతులు** కూడా **మిశ్రమమే** !

ఎలాగనగా, వీరు పరిపాలించుటకు లేదా నాయకులుగా ఉండుటకు ముందుకు రారు, దాసులుగా వుండుటకు సిద్ధపడరు, **పూర్తిగా దేవునికి తమను సమర్పించుకొనే** మనస్సు కలిగియుండరు.

**నిజానికి వీరు ప్రపంచ దేశములలో ప్రత్యేకత కలిగియున్నారు !!**

మన బైబిలు నందు భారతదేశం గూర్చి యెషయాలో వ్రాయబడిన వాక్యమును గమనించగలరు

**యెషయా 2 : 6 - 8**

**"...తూర్పున నుండిన జనుల సంప్రదాయములతో నిండుకొనియున్నారు...వారి దేశము విగ్రహములతో నిండియున్నది, వారు తమ చేతిపనికి తాము వ్రేళ్లతో చేసినదానికి నమస్కారము చేయుదురు. "**

ఔను, భారతీయులను గూర్చిన **స్పష్టమైన వివరణ.**

**ఇండియా తప్ప మరెక్కడ ఇంత ఎక్కువ విగ్రహాలు ఉన్నది ?**

నోవహు యొక్క ముగ్గురు కుమారులగు **షేము, హాము, యాపెతు** ద్వారా ఈ లోకమంతయు వ్యాపించెనని చూశాము.

ఇప్పుడు రెండవ ప్రపంచములో వున్న **మూడు** యుగములను గూర్చి చూద్దాం -

## I. పితరుల యుగము

నోవహు దినములోని జలప్రళయము **తరువాత** ఆరంభమై యాకోబు మరణము వరకున్న కాలము పితరుల యుగము, అది దేవుడు నిర్ణీత మనుష్యులతో **వ్యక్తిగతంగా** వ్యవహరించి, వారితో ఒడంబడిక చేసికొనిన కాలము.

**ఈ గొప్ప వ్యక్తులను మనము పితరులు అని పిలుస్తున్నాము.**




"పితరుల" వరుసలో
**మొదటిగా** వచ్చినది
**నోవహు,** తర్వాత
**అబ్రాహాము, ఇస్సాకు,**
**చివరిగా యాకోబు**
అనువారు.

దేవుడు మొదటి నిబంధన
నోవహుతో చేసెను.
**(ఆదికాండము 9 :**
**9,10,11)**

అనేక సంవత్సరముల
తర్వాత దేవుడు **అబ్రాముతో**
సహవాసము చేసెను,

తరువాత అతనికి **అబ్రాహాము** అని **పేరుపెట్టెను.**



విశ్వాసము నిమిత్తము అతడు
దేవునికి లోబడి, తన **ఏకైక**
**కుమారుడగు ఇస్సాకును** బలిగా
అర్పించుట ద్వారా **"విశ్వాసమునకు**
**తండ్రిగా"** పిలువబడెను.
**(ఆదికాండము 22 :1, 2,3)**

ఇతడు నోవహుకు
**పదియవ** తరమువాడును,
ఆదాముకు **ఇరవైవ**
తరము వాడుగాను
వుండెను.

## దేవుడు అబ్రాహామును పిలిచినపుడు అతడెలా వుండెను ? అతడు నిజమైన దేవుని సేవించుచుండెనా ?

దీనికి జవాబును క్రింది వాక్యములో తెలుసుకుందాం-

**యెహోషువ 24 : 2**

"ఆదికాలము నుండి మీ పితరులు అనగా అబ్రాహాముకును, నాహోరుకును తండ్రియైన తెరహు కుటుంబిలకు నది (యూఫ్రటీసు) అద్దరిని నివసించి యితర దేవతలను పూజించిరి."

ఔను, అబ్రాహాము పూర్వకాలమున **విగ్రహారాధికునిగా** ఉండెను !!

దేవుడు అలా చెప్పడం ద్వారా అబ్రాహాముతో గొప్ప **వాగ్దానం** చేసెను, అబ్రాహాము ఆ ఆజ్ఞలను పాటించినందువలన దేవుడు అతనిని గొప్పగా ఆశీర్వదించెను,

దీనిని గూర్చి తెలుసుకుందాం-



**ఆదికాండము 12 :1-3**

"యెహోవా - నీవు లేచి నీ దేశము నుండియు నీ బంధువుల యొద్ద నుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము. నిన్ను గొప్ప జనముగా...చేయుదును,..."

**అబ్రాహాము జీవితమును** గూర్చి అనేకమైన విషయములను మనము తదుపరి పాఠములో చదువుకొందాం.

దేవుడు అబ్రాహామునకు తర్వాత అతని కుమారుడగు ఇస్సాకుతోను, తర్వాత ఇస్సాకు కుమారుడైన యాకోబుతోను సహవాసము కలిగియుండెను. యాకోబు 12 గోత్రములగు ఇశ్రాయేలీయులకు **తండ్రిగా** ఆయెను.

**ఈ నలుగురు పితరులను గూర్చి మన బైబిలు నందున్న మొదటి పుస్తకమగు ఆదికాండములో అనేక విషయాలు చెప్పబడియున్నది.**

## 2. యూదుల యుగము

పితరుల యుగములో కడపటివాడు యాకోబు - ఇతని మరణమునకు **తర్వాత** ఆరంభమైన కాలవ్యవధియే యూదుల యుగము.

ఇదివరకు ఒక మనుష్యునితో వ్యక్తిగత సంబంధము కలిగియుండిన దేవుడు ఇప్పుడు యాకోబు యొక్క 12 కుమారులతో సంతతితో - **ఇశ్రాయేలు జనాంగముతో సహవాసము కలిగియుండెను.**

మరియు వారి గురించి మనం ఏమి చదువుకున్నము ?

**ఆమోసు 3 : 2**

"భూమిమీద సకల వంశములలోను మిమ్మును మాత్రమే నేను ఎరిగియున్నాను.."

ఔను, ఇక్కడ దేవుడు **ఇశ్రాయేలు దేశాన్ని** మాత్రమే గుర్తించి దత్తతు తీసుకొనియున్నాడు - చదువుదాం

**"దేవుడు ఇశ్రాయేలు జనాంగమును తన సొంత జనముగా ఏర్పరచుకొనెను"**

**(నిర్గమ 3 :10)**

ఈ **యుగము** లేదా కాల పరిమితిలో ఇశ్రాయేలు దేశముతో దేవుడు సహవాసము కలిగియుండెను, మరియు ఆ కాలములో వారు దేవునితో 1800 సంవత్సరములకు పైగా అనేక **అనుభవములను** పొందుకొనిరి.



ఈ యుగములో, ఇశ్రాయేలు జనాంగము ఐగుప్తులో **“బానిసలుగా”** చేయబడ్డారు, అప్పుడు దేవుడు ఫరో చేతినుండి వీరిని దేవుడు మోషే ద్వారా తన బలముతో **విడిపించెను.** ఈ కార్యములన్నియు బైబిల్ లోని రెండవ పుస్తకమగు **నిర్గమకాండములో వివరముగా** వ్రాయబడియున్నవి.


అటుతర్వాత ఇశ్రాయేలు జనాంగము **“వాగ్దానదేశమగు”** కనానులోనికి తీసుకొనిపోబడిరి. అనేకమంది **ప్రవక్తలను** లేపి, వారి ద్వారా దేవుడు తన **నియమములను** ఇచ్చి, **మార్గదర్శకుడిగా** వారిని యెడతెగక నడిపించెను. ఈ ప్రవక్తలు దేవుని మాటలను బోధించి వాటిని **పుస్తకములుగాను** వ్రాసిపెట్టియున్నారు. బైబిలులో **యెషయా** గ్రంథము నుండి **మలాకీ** గ్రంథము వరకున్నవి ప్రవచన గ్రంథములే.

➡ **యుదుల కాలమందు,**

దేవుడు ఇశ్రాయేలియులకు మోషే ద్వారా తన **దైవిక ఆజ్ఞలను ఇచ్చెను.**
**(నిర్గమ 24 : 12)**

ఈ ధర్మశాస్త్రము **పది ఆజ్ఞలను** మరియు రోజువారీ జీవనంలోని సకల విషయాలను అనగా "మల విసర్జన" ఎలా చేయవలననే కార్యములను కూడ కలుపుకొని సుమారు **3600 శాసన నియమాలు** ఇవ్వబడినవి. **(ద్వితి 23:12,13)**

బైబిలు గ్రంథములోని **నిర్గమకాండములో** మరియు **ద్వితియోపదేశకాండములో** ఈ ఆజ్ఞలను గూర్చి వివరముగా వ్రాయబడియున్నది.



ఆఖరిగా, ఇశ్రాయేలులో దేవుని అద్వితీయ కుమారుడగు **యేసు ప్రభువు** "ధర్మశస్త్రమునకు లోబడినవాడిగా" జన్మించెను.

**గలతీయులు 4 : 4,5**

**"అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను ఆయన స్త్రీయందు పుట్టి,... ధర్మశస్త్రమునకు లోబడినవాడాయెను."**

**ఇశ్రాయేలు జనాంగము ఎంత గొప్ప మరియు అపరిమితమైన ఆశీర్వాదములు పొందియున్నారు !!**

కాని యుదులు **యేసుక్రీస్తును "దేవుని కుమారునిగా" అంగీకరించక, సహజముగానే ఆయనను విసర్జించిరి.**

కాబట్టి యేసుప్రభువు పలికిన క్రింది మాటలతో **యూదుల యుగము** ముగిసినది.



**మత్తయి 23 : 28**

**"ఇదిగో మీ యిల్లు మీకు విడువబడియున్నది"**

ఔను, **యూదుల యుగములో ఆశీర్వదములుగల** "ఇల్లు" ప్రస్తుతం "విడవబడియున్నది". కాబట్టి యూదుల యుగము **ముగింపునకు** వచ్చియునది.

మనమిప్పుడు రెండవ ప్రపంచము యొక్క ఆఖరి భాగమునకు వచ్చియున్నాము.

## 3. సువార్త యుగము

రెండవ ప్రపంచములోని మూడవదియు, ఆఖరిగా నున్న యుగమును లేదా కాలవ్యవధిని గూర్చి తెలుసుకుందాం-

**(చిత్రపటములో చూడండి)**

ఈ భాగము **"సువార్త యుగము"** లేదా **"క్రైస్తవ యుగముగా"** పిలువబడుచున్నది. ఈ యుగమును గూర్చి మనము ఈ సువార్తను గూర్చి క్రింది వాక్యము ద్వారా చదువగలము

**రోమా 16 : 25, 26**

**"..., అనాది నుండి రహస్యముగా ఉంచబడి యిప్పుడు <u>ప్రత్యక్షపరచబడిన మర్మము...ఈ మర్మమును</u> అనుసరించియున్న నా సువార్త ప్రకారముగాను, యేసుక్రీస్తును గూర్చిన ప్రకటన ప్రకారముగాను,...."**

అవును, ఈ **"క్రైస్తవ యుగములోనే"** సువార్త లేదా **"యేసును గూర్చిన బోధనలు"** ప్రకటింపబడుతుంది. ఈవిధముగా **మర్మములన్నియు** ప్రత్యక్షపరచబడును.



ఈ **రహస్యమేమిటి** ? దీనిని గూర్చి మనము క్రింది వాక్యము ద్వారా చదువగలము

**ఎఫెసీయులు 3: 5,6**

**"ఈ మర్మము...పూర్వకాలము యందు మనుష్యులకు తెలియపరచబడలేదు. ఈ మర్మమేదనగా-అన్యజనులు..సమానవారసులును...ఒక శరీరమందలి సాటి అవయవములును,..."**

క్రీస్తు యొక్క **"ఒకే శరీరమునకు"( ఎఫెసీ. 4:4)** సభ్యులగుటకు **యూదులును, అన్యజనులును** పిలువబడియున్నారనుటయే ఆ **"మర్మము".**

## క్రీస్తు యేసు యొక్క సంఘము !! (మత్తయి 16:18)

క్రీస్తు యేసు యొక్క **సంఘము** అనే అంశమును మనము **రాబోయే తరగతులో** చూద్దాం.

**ఆఖరిగా రెండవ ప్రపంచము** ఈ సువార్త యుగముతో **ముగియును.**

మనము ఈ రెండవ ప్రపంచము లేదా లోక **అంతమును** గూర్చి ఏమి **చదుకొనియున్నాము**?

మనము ఈ విషయమును క్రింది వాక్యము ద్వారా తెలుసుకుందాం–

**2 పేతురు 3 : 7,10**

**“అయితే ఇప్పుడున్న ఆకాశమును, భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినమువరకు అగ్నికొరకు నిలువ చేయబడినదై అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి.”**

**“అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును. పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీద నున్న కృత్యములును కాలిపోవును.”**

పై తెలిపిన వాక్యములో అపొ. పేతురు, ఇప్పుడున్న రెండవ ప్రపంచము **“అగ్నిచే”** కాలిపోవునని వ్రాయుచున్నాడు.

**ఈ వాక్యము యొక్క భావమేమి ?**


మొదటి ప్రపంచములోని జలప్రళయము వలె రెండవ ప్రపంచములోని **“అగ్ని”** కుడా ప్రత్యక్షముగా ఉన్నదా?

క్రింది వాక్యము ఏ బైబిలు భాషలో వ్రాయబడియున్నదో పరిశీంచి తెలుసుకుందాం.



**2 పేతురు 3: 10**

**“..భూమియు దానిమీద నున్న కృత్యములును కాలిపోవును...”**

 ఇక్కడ **ఎటువంటి** కృత్యము లేక **క్రియలు** కాలిపోవును?

అది **"భూమిలో"** నున్న దుష్ట కార్యములు - అబద్ధము, దొంగతనము, మోసము, స్వార్థము మొదగునవి.

**ఇలాంటి కృత్యము అక్షరార్థమగు అగ్నితో ప్రత్యక్షముగా ఎలా కాలిపోవును ?**

**పై చెప్పబడిన కార్యములు కాలేస్వభావము లేనివి !**

కాబట్టి రెండవ ప్రపంచమును కాల్చివేయు **"అగ్ని"**ని **సూచన ప్రాయముగా** తీసుకొనవలెను.

సూచన భాషలో **"అగ్ని"** అనగానేమి?

దీనికి జవాబును తెలుసుకుందాం.

**జెఫన్యా 3 : 8**

**"కాబట్టి యెహోవా సెలవిచ్చు వాక్కు ఏమనగా-నాకొరకు కనిపెట్టుడి, నేను లేచి యెరపట్టుకొను దినము కొరకు కనిపెట్టియుండుడి, నా ఉగ్రతను, నా కోపాగ్ని అంతటిని వారిమీద కుమ్మరించుటకై అన్యజనులను పోగుచేయుటకును గుంపులు గుంపులుగా రాజ్యములను సమకూర్చుటకును నేను నిశ్చయించుకొంటినిబీ నా కోపాగ్ని చేత భూమియంతయు కాలిపోవును."**

భూమిని నియమించు **దుష్ట అమర్పులన్నిటికిని** విరుద్ధమైన దేవుని **నీతిగల ఉగ్రతను** మరియు న్యాయతీర్పును ఈ **"అగ్ని"** సూచించున్నది.



**యెషయా 24:3వ** వచనము ప్రకారముగా ఆ **భూమిపై** సమస్తము నాశనమైపోతున్నప్పుడు



దుష్ట అనుభవముల ద్వారా లోకనివాసులు గొప్ప పాఠములు నేర్చుకొందురు.

## యెషయా 26 : 9

**"...నీ తీర్పులు(అగ్ని) లోకమునకు రాగా లోకనివాసులు నీతిని నేర్చుకొందురు."**

ఔను, "భూమి" మీద నున్న ఇటువంటి **దుష్ట అమర్పుల యొక్క నాశనమును** గూర్చి పేతురు కూడ వ్రాయుచున్నాడు.

## 2 పేతురు 3 : 10

**"అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును."**

ఇక్కడ "పంచభూతములు" అనగా **భూమిమీద నున్న అమర్పులను** లేదా **కంటికి కనిపించే మానవ పరిపాలనను** సూచించుచున్నది, అవి

**రాజకీయము/ ఆర్థికము/మతము/ సామాజికము**

**ఆ అమర్పులు లయమైపోవును. కొవ్వొత్తి వెలుగుతున్నప్పుడు ఎలాగు మైనము అగ్ని ద్వారా కాల్చబడి కరిగి(melt) అదృశ్యమైపోతుందో అలాగే ఈ అమర్పున్నియు పూర్తిగా నాశనమగును.**



ఈ **"అగ్నిని"** గూర్చి మన ప్రభువైన యేసు **"గొప్ప శ్రమ(great tribulation)"** కాలము అని చెప్పుచున్నాడు-

**మత్తయి 24 : 21 , 22**

**"లోకారంభము నుండి...అట్టి శ్రమ కలుగలేదు,...ఆ దినము తక్కువ చేయబడక పోయిన యెడల ఏ శరీరియు తప్పించుకొనడు...."**

కావున, ఈ **దుష్ట అమర్త్యులపై** వచ్చే గొప్ప **న్యాయతీర్పు** మరియు దాని **నాశనమే "అగ్ని"ని సూచించుచున్నది.** మరియు రెండవ ప్రపంచము యొక్క నాశనకరమైన ముగింపు నుండి అనేకులు తప్పించుకొని బ్రదికేయుందురని క్రింది వాక్యము చదివి తెలుసుకొనగలము-

**జెకర్యా 14 : 16**

**"మరియు యెరూషలేము మీదికి వచ్చిన అన్యజనులలో శేషించినవారందరును.... వత్తురు."**


అవును, ఈ రెండవ ప్రపంచము యొక్క అంతము మహిమకరమైన **మూడవ ప్రపంచము** యొక్క ఆరంభమునకు నడిపించును.

**2 పేతురు 3 : 13**వ వాక్యము ప్రకారముగా **"మనమాయన వాగ్దానములను బట్టి క్రొత్త ఆకాశము కొరకును, క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము. వాటియందు నీతి నివసించును."**

భూమిమీద రాబోయే ఈ **నీతిగల** పరిపాలన లేదా ప్రపంచము గూర్చి చాలా **తక్కువమందికే** తెలిసియున్నది.



'C' అనే అక్షరము ఈ యుగముల చిత్రపటమును మూడవ ప్రపంచము యొక్క కాలవ్యవధిని సూచించును.




ఈ ముడవ ప్రపంచమును గూర్చి మనము క్రింది వాక్యములో చదువగలము

## 2 పేతురు 3 : 13

**"అయినను.... మనమాయన వాగ్దానమును బట్టి క్రొత్త ఆకాశముల కొరకును, క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము. వాటియందు నీతి నివసించును."**

ఈ వాక్యమున **రాబోయే** ముడవ ప్రపంచములో **"నీతి"** నివసించునని చదువుచున్నాము,

మరలా ఈ వాక్యమున, ఆ ప్రపంచములో **"క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి"** ఉండవలెనని చదువుచున్నాము.

**వాటి భావమేమి ?**

**క్రొత్త ఆకాశము** → భూమిమీద నున్న క్రొత్త అదృశ్యమైన **ఆత్మీయ** పరిపాలన లేదా భూమిలోని వ్యవహారాల నియంత్రణ.

**క్రొత్త భూమి** → భూమిమీద కంటికి కనబడు క్రొత్త **మానవ** (శారీరక) పరిపాలన లేదా భూమిలోని వ్యవహారాల నియంత్రణ.

ఇంతకు ముందుండిన **మొదటి మరియు రెండవ ప్రపంచముల** వలె కాకుండ మూడవ ప్రపంచములోని క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి "నీతిగలదై" యుండును.

ఈ మూడవ ప్రపంచమును **ఎవరు** నియంత్రించెదరు?
దీనిని గూర్చి క్రింది వాక్యము ద్వారా చదువుకొందాం.

**ప్రకటన 20 : 4,6**

**"...వారు బ్రదికినవారై, వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడ రాజ్యము చేసిరి."**

**"...వీరు దేవునికిని, క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు."**



కాబట్టి మన ప్రభువైన యేసుక్రీస్తు....తన శరీర అవయవములగు సంఘముతో **కలిసి** ఈ భూమిని 1000 సంవత్సరములు పరిపాలింతురు.

తద్వారా మన సుదీర్ఘ కాల ప్రార్థన కూడా నెరవేరుతుంది. చదువుదాం-

**మత్తయి 6 : 10**

**"..నీ రాజ్యము వచ్చును గాక! నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక!"**



ఇది, **సువార్త యుగములో** క్రీస్తు అడుగుజాడలలో నడుస్తూ **శ్రమననుభవించిన** వారందరికి ఇవ్వబడిన **వాగ్దానము** నెరవేరే కాలముగా వుండును.

**2 తిమోతి 2 : 12**

**"సహించిన వారమైతే ఆయనతో కూడ ఏలుదుము."**

ఔను, **ముడవ ప్రపంచములో** వారు యేసుక్రీస్తుతో కూడా వెయ్యేండ్లు "పరిపాలన" చేయుదురు.

వీటిని గూర్చి మనము రాబోయే తరగతులలో వివరముగా తెలుసుకుందాం-

**ఈ మూడవ ప్రపంచము, రెండవ ప్రపంచము ముగించుటకు ముందే ఆరంభమగును.**

**( ఈ కార్యములను గూర్చి వివరముగా వచ్చే పాఠములో చూద్దాం )**

కావున, ఏ **"అగ్ని"** ద్వారా రెండవ ప్రపంచము **"కాల్చబడి"** నాశనమగునో దాని ద్వారానే **ముడవ ప్రపంచము ఆరంభమగును.**

ఇది **అక్షరార్థమైన "అగ్ని" కాదు** కాని, ప్రస్తుతపు లోకములోని **దుష్ట క్రమము మరియు అమర్చుల యొక్క పూర్తి నాశనమునకు ఈ "అగ్ని" సూచనగా** చెప్పబడుచున్నది.

క్రింది వాక్యమును చదివి తెలుసుకుందాం-

**1 కొరింథీ 7 : 31**

**"... ఈ లోకపు నటన గతించుచున్నది."**

ఈ విషయాన్ని క్రింది వాక్యము ద్వారా చదువుకొందాం

**యాకోబు 5 : 1-4**

**"ఇదిగో ధనవంతులారా, మీ మీదికి వచ్చెడి ఉపద్రవములను గూర్చి ప్రలాపించి యేడువుడి. మీ ధనము చెడిపోయెను, మీ వస్త్రములు చిమ్మటలు కొట్టినవాయెను. మీ బంగారమును, మీ వెండియు తుప్పుపట్టినవి,**

**వాటి తుప్పు మీమీద సాక్ష్యముగా ఉండి అగ్నివలె మీ శరీరములను తినివేయును,....ఇదిగో మీ చేలు కోసిన పనివారికియ్యక మీరు మోసముగా బిగపట్టిన కూలి మొఱ్ఱపెట్టుచున్నది. మీ కోతవారి కేకలు సైన్యములకు అధిపతియగు ప్రభువు యొక్క చెవులలో చొచ్చియున్నవి.”**

యాకోబు తన పత్రికలోని ఈ ప్రవచన వాక్యము,..కార్మికులకు మరియు యజమానులకు **వచ్చే పోరాటములో ధనవంతుల మీదికి రాబోయే ఉపద్రవములను,** గూర్చి **“అగ్ని”** అని సూచన భాషలో చెప్పుచున్నాడు.


ప్రకటన **16:16**వ **మరియు యోవేలు 3:14**వ వాక్యములలో **“హార్మెగిద్దోను” యుద్ధము** అని ఇది సూచించబడుచున్నది, మరియు **లోకమంతయు** ఇలగే జరుగును.

(**“హార్మెగిద్దోను”** యుద్ధము గూర్చి మనము రాబోయే పాఠములో వివరముగా చదువగలము)

ఆ కాలములోని స్థితిగతులను గూర్చి క్రింది వాక్యము ద్వారా తెలుసుకుందాం-

**యెహెజ్కేలు 7 : 19**

**“తమ వెండిని వీధులలో పారవేయుదురు, తమ బంగారమును నిషిద్ధమని యెంచుదురు. యెహోవా ఉగ్రత దినమందు వారి వెండియే గాని, వారి బంగారమే గాని వారిని తప్పింపజాలదు...”**



**ఈ కాలమును గూర్చి చూచినపుడు చాలా విభ్రాంతి కలిగిస్తున్నది.**

**ఔను, ఆ పరిస్థితులు ఎలా వుండునో ఆలోచించి చూడండి.**



దీనిని గూర్చి మన యేసుప్రభువు ఇలా చెప్పియున్నాడు.

**మత్తయి 24 : 21**

**"లోకారంభము నుండి ఇప్పటివరకు అట్టి శ్రమ కలుగలేదు, ఇక ఎప్పుడును కలుగబోదు."**

అది **"గొప్ప శ్రమ"** కాలము అని చెప్పబడియున్నది.

అయినను సంతోషకరమైన సంగతి ఏమనగా, **కొందరు శరీరులు ఆ నాశనము నుండి బ్రదికెదరు** అని మనము క్రింది వాక్యము ద్వారా చదువగలము-

**మత్తయి 24 : 22**

**"ఆ దినములు తక్కువ చేయబడక పోయినయెడల ఏ శరీరయు తప్పించుకోనదు ఏర్పరచబడినవారి నిమిత్తము ఆ దినము తక్కువచేయబడును."**

అవును, ఈ లోకములోని దుష్ట అమర్చులన్నియు నాశనము చేయబడి, మనుష్యులందరు దేవునికి విధేయులుగా చేయబడినప్పుడు, ఆ **"గొప్ప శ్రమ"** **దైవీకమైన రీతిలో** నిలిపివేయబడును. ఈ కార్యము ముగిసినపుడు ఇంకను కొందరు ఈ లోకమున శేషముగా వుందురని **జెకర్యా 4:6** నందు వ్రాయబడియున్నది.

**ప్రపంచ వ్యాప్తంగా నున్న ఈ విప్లవము యొక్క చిన్న మాదిరిని మనము 18వ శతాబ్దములో(1760వ సం//లో) జరిగిన ఫ్రెంచి విప్లవములో చూడగలము.**




ఔను, అక్కడ ఒక దేశములో సంభవించిన విప్లవము, **ప్రపంచ వ్యాప్తంగా** సంభవించెను, అలా జరిగి ముగిసిన కొన్ని సంవత్సరములకు అది **ప్రపంచ విప్లవముగా** పిలువబడును. మరియు రెండవ ప్రపంచము యొక్క శిథిలాలపై **జనులెల్లరు చూస్తుండగా** దేవుని రాజ్యము ఇశ్రాయేలు దేశములో స్థాపించబడును. లోకమందున్న సకల దేశములు ఆయన పరిపాలన క్రిందికి వచ్చెదరు. క్రింది వాక్యమును చదివి తెలుసుకుందాం-

**జెకర్యా 8 : 22**

**"అనేక జనములును బలముగల జనులును యెరూషలేములో సైన్యములకు అధిపతియగు యెహోవాను వెదకుటకును, యెహోవాను శాంతిపరచుటకును వత్తురు. "**

ఔను, రాబోయే కాలములో **"భూసంబంధమైన దేవుని రాజ్యము" యెరూషలేము** కేంద్రముగా ఆరంభమౌతుంది. ఈ కార్యములు అనేక క్రైస్తవులకు చాలా **ఆశ్చర్యకరముగా** వుండును. **సకల దేశములు** ఈ రాజ్యమునకు క్రింద వచ్చుటకు కోరుకొందురు.




 దీనిని గూర్చి బైబిలులో **మళ్ళీ మళ్ళీ** వ్రాయబడియున్నది.

**మత్తయి 8: 11**

**"అనేకులు తూర్పునుండియు, పడమటనుండియు వచ్చి అబ్రాహాముతో కూడను,**

ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను పరలోకరాజ్యమందు కూర్చుందురు.."

**పునరుత్థానులుగా లేచిన దేవుని విశ్వాసులు** ఈ లోకమందు **బోధకులుగాను, పాలకులుగాను** ఉందురు, ఈ భూమిమీద నీతితో పరిపాలించెదరు.
అటుతర్వాత క్రింది వాక్యము యొక్క నేరవేర్పులో ఇది జరుగును-

**కీర్తన 45 : 16**

"నీ పితరులకు ప్రతిగా నీకు కుమారులుందురు. భూమియందంతట నీవు వారిని అధికారులుగా నియమించెదవు."

వీరు దేవునికి తగిన విశ్వాసులుగాను, **"పితరులుగాను"** వున్నను వీరు **యేసుకు ముందు** జీవించినందున వీరికి సంఘ క్రమములో **స్థానము కల్పించలేదు** !

కాని వీరు తమ బహుమతిని యేసు నుండి పొందవలెను కాబట్టి, **యెషయా 9:6వ** వాక్యము ప్రకారముగా ఆయన వారికి **"తండ్రి"** అగును మరియు ఆయనకు వారు **"పిల్లలు"గా** ఉన్నందున...**మానవులకు పాలకులిగాను** లేదా భూమి అంతటికి **"రాజకుమారులు"గాను** లేదా **పితరులుగాను** చేయబడుదురు.
నేడు అబ్రాహాము, దావీదు, మోషే మొదలగువారందరు పరలోకమందునట్లు తలంచుచున్న అనేకులకు ఇది ఆశ్చర్యముగా ఉండును.

అయితే **పరలోకము నుండి వచ్చిన ఒకరి సమాచారము మనము గమనించవలెను,** అది

**యోహాను 3 : 13**

"మరియు పరలోకము నుండి దిగివచ్చినవాడే, అనగా పరలోకములో ఉండు మనుష్యకుమారుడే తప్ప పరలోకమునకు ఎక్కిపోయిన వాడెవడును లేడు. "

**దీనిని గూర్చి స్పష్టముగా వ్రాయబడియున్నది !**

కాబట్టి వీరు దేవుని రాజ్యములో "పితరులుగా" ఉండుటకు **పునరుత్థానులుగా** లేపబడుదురు.

**"పితరులు"**

భవిష్యత్ తరగతులలో ఈ విషయాలన్నింటి గురించి చాలా **వివరముగా** అధ్యయనం చేస్తాము.

ఈ పితరుల వరుస **హేబెలు నుండి బాప్తిస్మమిచ్చు యోహాను** వరకు వున్నది.
బాప్తిస్మమిచ్చు యోహాను పెంతెకోస్తు దినమునకు ముందు ఆఖరిగా మరణించిన వ్యక్తి.

వీరిలో కొందరు మోషే, దానియేలు, యోసేపు, సమ్సోను, దావీదు, నోవహు, మొదలగు ప్రవక్తలు వున్నారు.




ఆ కాలమును గూర్చి మరల చదువుదాం–

**యోహాను 5 : 28,29 & దానియేలు 12 : 2**

**"...ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని... బయటికి వచ్చెదరు."**

**"సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు.."**



అవును, ఇది **మృతులు మేలుకొనే సమయము**-

**1 కొరింథీ. 15:22 "..క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు."**
అను వాక్యము అప్పుడు **నేరవేర్చబడును.**

అవును, ఈ **లోకము యొక్క న్యాయతీర్పు దినము కూడ** ఇదే **సమయమునందు** జరుగును-

**అపొ.కా 17: 31**

**"ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పుతీర్చబోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు."**



అవును, అప్పుడు **"న్యాయ తీర్పుతీర్చుటకు" నియమించబడినది** యేసుప్రభువే.

అనేకమంది దుర్బోధకులు మూఢనమ్మకస్తులు ఈ **"తీర్పుదినమును" గూర్చి భయపడుచున్నారు.**

భవిష్యత్ తరగతులలో ఈ దినమును గురించి చాలా **వివరముగా** అధ్యయనం చేస్తాము. కానీ అది **గొప్ప సంతోషమునిచ్చు "రోజు"గా** బైబిలు గ్రంథములో చదువుచున్నాము, చదువుదాం-

**కీర్తనలు 98: 8,9**

**"ఆయన సన్నిధిని నదులు చప్పట్లు కొట్టును గాక, కొండలు కూడి ఉత్సాహధ్వని చేయునుగాక. భూమికి తీర్పు తీర్చుటకై నీతినిబట్టి లోకమునకు తీర్పు తీర్చుటకై న్యాయమునుబట్టి జనములకు తీర్పు తీర్చుటకై యెహోవా వేంచేసియున్నాడు. "**

నిజానికి, పై వాక్యము నందు సూచన భాషలో ఈ తీర్పు దినము ఒక **గొప్ప సంతోషకరమైన దినముగా** చెప్పబడియున్నది.

**సరిగ్గా చెప్పాలంటే,** ఈ కార్యములన్నియు మనుష్యుని కొరకైన దేవుని **చిత్తము.**

క్రింది వాక్యమును చదువుదాం

**1 తిమోతి 2 : 3,4**

**"ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది. ఆయన, మనుష్యులందరు రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించు చున్నాడు."**

ఇదే విషయాన్ని అపొ. పేతురు చెప్పినపుడు–

**2 పేతురు 3:9**

**'కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడుగాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు. "**

ఈ వాక్యము యొక్క భావమేమి ?

అందరు "మారుమనస్సు(saved)" పొందవలెననుటలో వున్న అర్థమేమి ?



**ఈ వాక్యమును అనేకులు అర్థము చేసుకొన్నట్లు,"మారుమనస్సు(saved)" పొందిన "వారందరూ పరలోకమునకు" వెళ్లెదరా ?**

మనము ఇదివరకు చదివిన పాఠములలో చెప్పినట్లు, మరణము నుండి పునరుత్థానమును పొందుకొనుట ద్వారా వచ్చు (మరణ తీర్పు నుండి) రక్షణను **"మారుమనస్సు లేదా విడుదల(saved)"** అనే పదము సూచించున్నది.


ఈ **పునరుత్థానము** మన ప్రభువైన యేసు విమోచన క్రయధనముగా చెల్లించుట ద్వారా మనకు దొరికినది **(1 కొరింథీ 15 : 21, 22).**

కాబట్టి **మనుష్యులందరు** మరణము నుండి రక్షణ పొంది పునరుత్థానమును స్వీకరించుకొందురు.

అవును, **దేవుని వాక్యమను సత్యము** గురించి స్పష్టమైన జ్ఞానం ద్వారా **అందరు** వారి పాపపు స్థితి నుండి విడుదల పొందుటకు సమర్థత కలిగియుందురు.

దేవుని వాక్యం సాధారణముగా, సరళముగా మరియు అందరికీ అర్థమయ్యేలా చేయబడుతుంది.

కాబట్టి **బైబిలు నందు రక్షణ ప్రణాళికను** మనమిలా చిత్రపటము ద్వారా చూపవచ్చును-




# రక్షణ పొందే మార్గము

"అందరూ రక్షణ పొందవలెనని" దేవుడు **యిచ్ఛయించినను,** కొందరు సత్యమును గూర్చి ఆసక్తి లేక, దానిని ఆచరించుటకు మనస్సు లేనివారిగా వుందురు.

అటుతర్వాత **అందరూ** "సత్యమును గూర్చిన జ్ఞానమును" పొందవలెను...ఎందుకనగా అందరూ వారి పాపపు స్థితి నుండి విముక్తి పొంది **పవిత్రపరచబడాలి,** అది **సత్యం** ద్వారా మాత్రమే సాధ్యమౌతుంది.

యోహాను 17: 17

"సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము, నీ వాక్యమే సత్యము."

**అవును, మనము సత్యము ద్వారా ప్రభావితం అయినప్పుడు మత్రమే, అది మనలను పాపపు మార్గము నుండి వేరుపరచి పవిత్రులనుగా చేయుట సాధ్యమగును.**

ఆ పరిస్థితిలో లోక ప్రజలు సత్యమును పొందుకొనుటకు దేవుడు ప్రణాళికను సిద్ధపరచియున్నాడు–

హబక్కూకు 2 : 14

"ఏలయనగా సముద్రము జలములతో నిండియున్నట్టు భూమి యెహోవా మాహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును."



## యెషయా 26: 10

**"దుష్టులకు <u>దయచూపినను</u> వారు నీతిని నేర్చుకొనరు, వారు <u>ధర్మక్షేత్రములో</u> నివసించినను యెహోవా మాహాత్మ్యము ఆలోచింపక అన్యాయము చేయుదురు. "**




వీరు దేవుని మరియు నీతిని **మొండి పట్టుదలతోను, బుద్ధిపూర్వకముగాను** ఎదిరించెదరు.

కాబట్టి వారు **"అంతిమ తీర్పు"** పొందుటకు అప్పగించబడెదరు. క్రింద చదివి తెలుసుకుందాం–


## ప్రకటన 21 : 8

**"పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును, అగ్నిగంధకములతో మండు గుండములో పాలుపొందుదురు. ఇది రెండవ మరణము."**

**ఈ వాక్యము యొక్క అర్థమేమి ?**

ఈ **"అగ్నిగంధకములతో మండు గుండము"** గూర్చియు, **"రెండవ మరణమును'** ' గూర్చియు రాబోయే తరగతులలో తెలుసుకొందాం.

ఇలాగున, **వెయ్యేండ్ల మెస్సీయా యుగము** అంతమునకు వచ్చును.



ఈ యుగాంతమున భూమి యొక్క స్థితిని గూర్చి
క్రింది వాక్యములో చదువుదాం

**ప్రకటన 21 : 4**

**"ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు,... మొదటి సంగతులు గతించిపోయెనని...."**


## ఎంత గొప్ప వాగ్దానము ! పరదైసు రానున్నది.

**మూడవ ప్రపంచము** మొదటి భాగం వెయ్యేండ్లు ముగిసిన తర్వాత **"యుగయుగములు"** ఆరంభమగును. ( ఎఫెసీ 2:7)


మనము చూచిన **మొదటి ప్రపంచము, రెండవ ప్రపంచము** వలే కాకుండా,..**ముడవ ప్రపంచము అంతములేని యుగముగా వుండును.**

ఔను, మనము ఈ పాఠము ముగించుకొన్నను, **మూడవ ప్రపంచమునకు ముగింపు** లేదు !

**----ఆమేన్ !----**




# THE FLOOD
# జలప్రళయం




(నోవహు జీవితపు 600వ సంవత్సరంలో (ఆది 7:11), అతని వయస్సు 599 సంవత్సరాలు.)

(నోవహు వయస్సు 601వ సం//లు ఉన్నప్పుడు, అది మొదటి నెల 1వ రోజు(ఆది 8:13), అప్పుడు అయన 601వ సంవత్సరముల వయస్సుగలవడు కాదు, కానీ ఆయనకు 601వ సంవత్సరము అప్పుడే ఆరంభమైనది, తత్ఫలితంగా ఆ తేదీ వరకు ఆయన 600 సం//లు పూర్తిగా జీవించెను. )

For Private Circulation Only




NOT FOR SALE

For more Subjects contact: MESSENGERS OF CHRIST E-mail: thekingdom1_6@yahoo.com